BHARATH SAMACHAR DIGITAL

4, డిసెంబర్ 2025, గురువారం — భారత్ సమాచార్

# పకడ్బందీగా ఎన్నికల విధులను నిర్వర్తించాలి



**భారత్ సమాచార్, నిర్మల్ జిల్లా**: మైక్రో అబ్జర్వర్లు పకడ్బందీగా ఎన్నికల విధులను నిర్వర్తించాలని గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం సూచించారు. నిర్మల్ జిల్లా కలెక్టరేట్లో మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మైక్రో అబ్జర్వర్లుగా విధులు నిర్వహించబోయే అధికారులకు ముందుగానే సమాచారం అందించామని అన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులంతా పోస్టల్ బ్యాలెట్ ఓటు విధానాన్ని వినియోగించుకొని తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు. శిక్షకులు అందించిన సమాచారాన్ని తూచా తప్పకుండా పాటిస్తూ, ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని వివరించారు. ఈ సమావేశంలో డిపిఓ శ్రీనివాస్,డీఈవో భోజన్న, ఎల్డీఎం రామ్ గోపాల్, శిక్షకులు, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

© 2025 Bharath Samachar